# అధ్యాయం - 7

# నిరూపక రేఖాగణితం (Coordinate Geometry)

## రెండు బిందువుల మధ్య దూరం:

- ఏవైనా రెండు బిందువులు X - అక్షం పై ఉన్నట్లయితే ఆ బిందువులలోని x –నిరూపకాల మధ్య వ్యత్యాసం ఆ బిందువుల మధ్య దూరాన్ని తెలుపుతుంది.
- సాధారణంగా $A(x_1, 0)$; $B(x_2, 0)$ బిందువుల మధ్య దూరం $|x_2 - x_1|$
- రెండు బిందువులు Y – అక్షంపై ఉన్నట్లయితే ఆ బిందువుల్లోని y–నిరూపకాల మధ్య వ్యత్యాసాన్ని ఆ రెండు బిందువుల మధ్య దూరాన్ని తెలుపుతుంది.
- సాధారణంగా $A(0, y_1)$; $B(0, y_2)$ బిందువుల మధ్య దూరం $|y_2 - y_1|$
- X - అక్షానికి సమాంతరంగా ఉన్న రెండు బిందువులు $A(x_1, y_1)$; $B(x_2, y_1)$ మధ్య దూరం $= |x_2 - x_1|$
- Y – అక్షానికి సమాంతరంగా ఉన్న రెండు బిందువులు $A(x_1, y_1)$; $B(x_1, y_2)$ మధ్య దూరం $= |y_2 - y_1|$
- నిరూపక తలంలోని ఏవైనా రెండు బిందువులు $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ ల మధ్య దూరం

  $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$
- మూల బిందువు $O(0, 0)$ నుంచి $P(x_1, y_1)$ బిందువు దూరం $= \sqrt{x_1^2 + y_1^2}$

## సరేఖీయ బిందువులు:

ఒకే సరళరేఖ పై ఉన్న బిందువులను సరేఖీయ బిందువులు అంటారు. A, B, C బిందువులు ఒకే సరళరేఖపై ఉంటే AB + BC = AC కావాలి.

- ❖ A, B, C బిందువులు త్రిభుజ శీర్షాలు, AB, BC, CA లు త్రిభుజ భుజాలు అయితే
  - ABC సమబాహు త్రిభుజం కావాలంటే AB = BC = CA కావాలి.
  - ABC సమద్విబాహు త్రిభుజం కావాలంటే AB = BC లేదా BC = AC లేదా AB = AC కావాలి.

- ABC లంబకోణ త్రిభుజం కావాలంటే $AB^2 + BC^2 = AC^2$ లేదా $BC^2 + AC^2 = AB^2$ లేదా $AB^2 + AC^2 = BC^2$ కావాలి.
- ABC లంబకోణ సమద్విబాహు త్రిభుజం కావాలంటే లంబకోణ త్రిభుజం, సమద్విబాహు త్రిభుజం కావాలి.
- ABC విషమబాహు త్రిభుజం అయితే $AB \neq BC \neq CA$.

❖ A, B, C, D బిందువులు చతుర్భుజి నాలుగు శీర్షాలు, AB, BC, CD, BA లు చతుర్భుజి నాలుగు భుజాలు, AC, BD లు చతుర్భుజి కర్ణాలు అయితే

- చతురస్రం అయితే AB = BC = CD = DA, AC = BD కావాలి.
- రాంబస్ (సమ చతుర్భుజం) అయితే AB = BC = CD = DA, $AC \neq BD$ కావాలి.
- దీర్ఘ చతురస్రం అయితే AB = CD; BC = DA, AC = BD కావాలి.
- సమాంతర చతుర్భుజం అయితే AB = CD; BC = DA, $AC \neq BD$ కావాలి.

**విభజన సూత్రం:**

- $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ బిందువులను కలిపే రేఖని $m_1 : m_2$ నిష్పత్తిలో అంతరంగా విభజించు బిందువు P(x, y).

$$\text{బిందువు నిరూపకాలు} = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

- $A(x_1, y_1)$; $B(x_2, y_2)$ బిందువుల మధ్య బిందువు (1:1 నిష్పత్తిలో అంతరంగా విభజించే బిందువు)

$$= \left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$$

- త్రిభుజంలోని మధ్యగత రేఖల మిళిత బిందువును "గురుత్వ కేంద్రం" అంటారు. గురుత్వ కేంద్రం ప్రతి మధ్యగత రేఖను 2 : 1 నిష్పత్తిలో విభజిస్తుంది.
- $A(x_1, y_1)$; $B(x_2, y_2)$; $C(x_3, y_3)$ లు త్రిభుజం ABC శీర్షాలు అయితే గురుత్వ కేంద్రం

$$G = \left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$$

- గురుత్వ కేంద్రాన్ని 'గరిమనాభి' లేదా 'కేంద్రా భాసం' అని కూడా అంటారు.

sakshieducation.com

## త్రిథాకరణ బిందువులు:

ఒక రేఖా ఖండాన్ని మూడు సమాన భాగాలుగా విభజించు బిందువుల్ని "త్రిథాకరణ బిందువులు" లేదా "సమత్రి ఖండన బిందువులు" అంటారు.

AB రేఖా ఖండాన్ని 1 : 2, 2 : 1 నిష్పత్తిలో అంతరంగా విభజించు బిందువులు P, Q లను త్రిథాకరణ బిందువులు అంటారు.




## త్రిభుజం వైశాల్యం:

- $A(x_1, y_1)$; $B(x_2, y_2)$; $C(x_3, y_3)$ బిందువులు త్రిభుజ శీర్షాలు అయితే త్రిభుజ వైశాల్యం

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

- $\Delta ABC$ వైశాల్యం 'O' అయితే A, B, C బిందువులు సరేఖీయాలు.

**"హెరాన్" సూత్రం:** a, b, c భుజాల పొడవులు కలిగిన త్రిభుజ వైశాల్యం $A = \sqrt{S(S-a)(S-b)(S-c)}$

ఇక్కడ $S = \dfrac{a+b+c}{2}$

- (0, 0); A(a, 0); B (0, b) శీర్షాలతో ఏర్పడే $\Delta OAB$ త్రిభుజ వైశాల్యం $= \frac{1}{2}|ab|$
- చతుర్భుజం నాలుగు శీర్షాలు ఇస్తే, రెండు త్రిభుజాలుగా విడగొట్టి; రెండు త్రిభుజ వైశాల్యాల మొత్తాన్ని చతుర్భుజ వైశాల్యం పరిగణిస్తాం.




ABCD చతుర్భుజం వైశాల్యం = $\Delta ABC$ వైశాల్యం + $\Delta ACD$ వైశాల్యం.

### రెండు బిందువులను కలిపే రేఖ వాలు:

- X - అక్షంతో సరళరేఖ చేసే కోణం ‘θ’ అయితే వాలు m = tanθ.
- $A(x_1, y_1), B(x_2, y_2)$ బిందువులను కలిపే రేఖాఖండం $\overline{AB}$ వాలు $= m = \frac{y_2 - y_1}{x_2 - x_1}$
- X - అక్షం వాలు ‘0’
- Y – అక్షం వాలు నిర్వచించలేము.

## ఒక మార్కు ప్రశ్నలు

**1. (0, –3), (0, –8), (0, 6), (0, 4) బిందువులు నిరూపక తలంలో ఎక్కడ ఉంటాయి?**

జ.దత్త బిందువులు (0, –3), (0, –8), (0, 6), (0, 4). ప్రతి బిందువులో X - నిరూపకం సున్నా. కాబట్టి ఈ బిందువులు y– అక్షంపై ఉంటాయి.

**2. కింద ఇచ్చిన బిందువుల మధ్య దూరం ఎంత?**

**(i) (–4, 0), (6, 0)  (ii) (0, –3), (0, – 8)**

జ. i) దత్త బిందువులు (– 4, 0), (6, 0). వీటిలో Y – నిరూపకం సున్నా. కాబట్టి ఇవి X - అక్షంపై ఉంటాయి.

X - అక్షంపై ఉన్న రెండు బిందువుల మధ్య దూరం $= |x_2 – x_1| = |6 – (–4)| = 10$ యూ.

ii) దత్త బిందువులు (0, –3), (0, –8) వీటిలో X – నిరూపకం సున్నా. కాబట్టి Y – అక్షంపై ఉంటాయి.

Y – అక్షంపై ఉన్న రెండు బిందువుల మధ్య దూరం $= |y_2 – y_1| = |– 8 – (–3)| = 5$ యూ.

**3. కింద ఇచ్చిన బిందువుల మధ్య దూరం కనుక్కోండి?**

**(i) (–5, 7) , (–1, 3)  (ii) (a, b) , (–a, –b)**

జ. $(x_1, y_1), (x_2, y_2)$ అనే రెండు బిందువుల మధ్య దూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

i) (–5, 7) , (–1, 3)ల మధ్య దూరం

$= \sqrt{(-1 - (-5))^2 + (3 - 7)^2} = \sqrt{4^2 + (-4)^2} = \sqrt{16 + 16} = \sqrt{2(16)} = 4\sqrt{2}$ యూ.

ii) (a, b) , (–a, –b) అనే రెండు బిందువుల మధ్య దూరం

$= \sqrt{(-a-a)^2 + (-b-b)^2}$

$= \sqrt{(-2a)^2 + (-2b)^2}$

$= \sqrt{4a^2+4b^2} = \sqrt{4(a^2+b^2)} = 2\sqrt{a^2+b^2}$ units

**4. బిందువు (–5, 6) ద్వారా పోయే వృత్త కేంద్రం (3, 2) అయితే దాని వ్యాసార్థాన్ని కనుక్కోండి?**

జ. వృత్త కేంద్రం O(3, 2) అనుకోండి.

వృత్తంపై ఉన్న బిందువు P(–5, 6)




∴ వృత్త వ్యాసార్థం r = O (3, 2), P(–5, 6)ల మధ్య దూరం

$= \sqrt{(-5-3)^2 + (6-2)^2} = \sqrt{64+16} = \sqrt{80}$

$= \sqrt{16 \times 5} = 4\sqrt{5}$ units

**5. బిందువులు P (2, –3), Q(10, y) ల మధ్య దూరం 10 యూనిట్లు అయితే y విలువ ఎంత?**

జ. దత్త బిందువులు P (2, –3), Q (10, y)

వీటి మధ్య దూరం PQ = 10 యూనిట్లు అని ఇచ్చారు.

$\Rightarrow \sqrt{(10-2)^2 + (y-(-3))^2} = 10$

$\Rightarrow \sqrt{8^2 + (y+3)^2} = 10$

$\Rightarrow 64 + (y+3)^2 = (10)^2 = 100$

$\Rightarrow (y+3)^2 = 100 - 64 = 36$

$\Rightarrow y + 3 = \sqrt{36} = \pm 6$

$y = \pm 6 - 3 \Rightarrow y = 6 - 3$ (or) $y = -6 - 3$

$y = 3$ (or) $y = -9$

**6. (a sinα, – b cosα), (–a cosα, b sinα) అనే రెండు బిందువుల మధ్య దూరం కనుక్కోండి?**

జ. $(x_1, y_1), (x_2, y_2)$ బిందువుల మధ్య దూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

అలాగే (a sinα, – b cosα) , (–a cosα, b sinα)ల మధ్య దూరం

$$= \sqrt{(-a\cos\alpha - a\sin\alpha)^2 + (b\sin\alpha - (-b\cos\alpha))^2}$$
$$= \sqrt{a^2(\cos\alpha + \sin\alpha)^2 + b^2(\sin\alpha + \cos\alpha)^2}$$
$$= \sqrt{(a^2 + b^2)(\sin\alpha + \cos\alpha)^2}$$
$$= \sqrt{a^2 + b^2}\ (\sin\alpha + \cos\alpha)$$

**7. బిందువులు (–1, 7), (4, –3) లతో ఏర్పడే రేఖాఖండాన్ని 2:3 నిష్పత్తిలో విభజించే బిందు నిరూపకాలను కనుక్కోండి?**

జ. దత్త బిందువులు (–1, 7) , (4, –3)

నిష్పత్తి $m_1 : m_2 = 2 : 3$

కనుక్కోవాల్సిన బిందువు నిరూపకాలు P (x, y) అనుకుంటే

విభజన సూత్రం ద్వారా

$$p(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$
$$= \left(\frac{2(4) + 3(-1)}{2 + 3}, \frac{2(-3) + 3(7)}{2 + 3}\right)$$
$$= \left(\frac{8 - 3}{5}, \frac{-6 + 21}{5}\right) = \left(\frac{5}{5}, \frac{15}{5}\right) = (1, 3)$$

∴ కావాల్సిన బిందువు P(x, y) = (1, 3)

**8. బిందువులు A , B లు వరుసగా (–2, –2) , (2, –4). అఆ రేఖాఖండంపై $AP = \frac{3}{7}AB$ అయ్యే విధంగా P బిందువు నిరూపకాలను కనుక్కోండి?**

జ. $AP = \frac{3}{7}AB$ అని ఇచ్చారు.



$\Rightarrow \frac{AP}{AB} = \frac{3}{7}$

$\Rightarrow \frac{AP}{AP+PB} = \frac{3}{7} (\because AB=AP+PB)$

$\Rightarrow 7AP = 3(AP + PB)$

$\Rightarrow 7AP - 3AP = 3PB$

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{AB} = \frac{3}{4}$

$\therefore$ P బిందువు AB రేఖాఖండాన్ని విభజించే నిష్పత్తి = 3 : 4

విభజన సూత్రం ప్రకారం

$\therefore$ P బిందువు నిరూపకాలు $P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$

$= \left(\frac{(3)(2) + (4)(-2)}{3+4}, \frac{3(-4) + 4(-2)}{3+4}\right)$

$= \left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) = \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$

**9. బిందువులు $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$, B (x + 1, y – 3) లచే ఏర్పడు రేఖాఖండం మధ్య బిందువు C (5, –2), అయితే x, y విలువలు కనుక్కోండి?**

జ. A $(x_1, y_1)$, B $(x_2, y_2)$ లచే ఏర్పడు రేఖాఖండం మధ్య బిందువు నిరూపకాలు $= \left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

బిందువులు $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$, B (x + 1, y – 3) ల మధ్య బిందువు C (5, –2) కాబట్టి

$(5, -2) = \left(\frac{\frac{x}{2} + x + 1}{2}, \frac{\frac{y+1}{2} + y - 3}{2}\right)$

$\frac{\frac{x}{2} + x + 1}{2} = 5 \Rightarrow \frac{x + 2x + 2}{4} = 5$

$\Rightarrow 3x + 2 = 20 \Rightarrow 3x = 20 - 2 = 18$

$\frac{\frac{y+1}{2} + y - 3}{2} = -2 \Rightarrow \frac{y + 1 + 2y - 6}{4} = -2$

$\Rightarrow 3y - 5 = -8 \Rightarrow 3y = -8 + 5 \Rightarrow 3y = -3 \Rightarrow y = -1$

$\therefore x = 6, y = -1$



sakshieducation.com

**10. బిందువులు (2, 3), (x, y), (3, −2) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజం గురుత్వకేంద్రం మూలబిందువు అయితే (x, y) ని కనుక్కోండి?**

జ. బిందువులు $(x_1, y_1)$, $(x_2, y_2)$ ,$(x_3, y_3)$ లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్రం

$$= \left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$$

బిందువులు (2, 3), (x, y), (3, –2) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్రం (0, 0), అని ఇచ్చారు.

$$\therefore\ (0, 0) = \left(\frac{2 + x + 3}{3}, \frac{3 + y + (-2)}{3}\right)$$

$$(0, 0) = \left(\frac{5 + x}{3}, \frac{1 + y}{3}\right)$$

$$\frac{5 + x}{3} = 0 \quad ; \quad \frac{1 + y}{3} = 0$$

$$\Rightarrow x = -5 \quad ; \quad y = -1$$

**11. బిందువులు A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3) లు వరుసగా సమాంతర చతుర్భుజం శీర్షాలైతే p విలువను కనుక్కోండి?**

జ. సమాంతర చతుర్భుజంలో కర్ణాలు పరస్పరం సమద్వి ఖండన చేసుకుంటాయని మనకు తెలుసు. కాబట్టి

AC మధ్య బిందువు = BD మధ్య బిందువు

$$\Rightarrow \left(\frac{6 + 9}{2}, \frac{1 + 4}{2}\right) = \left(\frac{8 + p}{2}, \frac{5}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right) = \left(\frac{8 + p}{2}, \frac{5}{2}\right)$$

$$\Rightarrow \frac{15}{2} = \frac{8 + p}{2} \Rightarrow 15 = 8 + p \Rightarrow p = 7$$

**12. (0, 0), (3, 0), (0, 2) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ వైశాల్యం కనుక్కోండి?**

జ. త్రిభుజం వైశాల్యం $\Delta = \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$

$$= \frac{1}{2}\left|0(0 - 2) + 3(2 - 0) + 0(0 - 0)\right|$$

$$= \frac{1}{2}|6| = 3$$

గమనిక: (i) (0,0), ($x_1$, $y_1$), ($x_2$, $y_2$) శీర్షాలుగా ఉన్న త్రిభుజ వైశాల్యం = $\frac{1}{2}|x_1y_2 - x_2y_1|$

(ii) (0, 0), (a, 0), (0, b) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ వైశాల్యం = $\frac{1}{2}|a \times b|$

**13. A (–1.4, –3.7), B (–2.4, 1.3) బిందువులను కలుపుతూ గీసిన రేఖ వాలు కనుక్కోండి?**

జ. దత్త బిందువులు A (–1.4, –3.7), B (–2.4, 1.3)

$$AB \text{ వాలు} = \frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{1.3 - (-3.7)}{-2.4 - (-1.4)} = \frac{1.3 + 3.7}{-2.4 + 1.4} = \frac{5}{-1} = -5$$

**14. A(–2, 8), B(–2,–2) లతో ఏర్పడు $\overline{AB}$ రేఖాఖండం Y–అక్షానికి సమాంతరంగా ఉంటుంది. ఈ వాక్యం సరైనదేనా? ఎందుకు? అయితే వాలు ఏవిధంగా ఉంటుంది.**

జ. $\overline{AB}$ రేఖ వాలు $= \frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{-2-8}{-2-(-2)} = \frac{-10}{0} =$ నిర్వచించడం కుదరదు.

AB వాలు నిర్వచించడం కుదరదు. కాబట్టి $\overline{AB}$ రేఖాఖండం Y–అక్షానికి సమాంతరంగా ఉంటుంది.

($\because$ Y –అక్షం వాలు కూడా నిర్వచించడం కుదరదు)

**15. x–2y +k = 0 అనేది, A (–1,3), B (0,4), C (–5, 2) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ మధ్యగత రేఖ అయితే k విలువ ఎంత?**

జ. A (–1,3), B (0,4), C (–5, 2) లచే ఏర్పడే త్రిభుజం గురుత్వ కేంద్రం

$$= \left(\frac{-1+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right) = \left(\frac{-6}{3}, \frac{9}{3}\right) = (-2, 3)$$

గురుత్వ కేంద్రం, త్రిభుజ మధ్యగత రేఖపై ఉండును. కాబట్టి గురుత్వ కేంద్రం (–2, 3) మధ్యగత రేఖను తృప్తిపర్చును.

$\therefore (-2) - 2(3) + K = 0$

$\Rightarrow -2 - 6 + k = 0 \Rightarrow K = 8$

**16. బిందువులు P (2, 5), Q (x, 3), ల గుండా పోయ్యే రేఖవాలు 2 అయితే x విలువ కనుక్కోండి?**

జ. బిందువులు P (2, 5), Q (x, 3) ల గుండా పోయే రేఖ వాలు 2.

ఇక్కడ $x_1 = 2, y_1 = 5, x_2 = x, y_2 = 3$

PQ రేఖ వాలు

$$\Rightarrow \frac{y_2 - y_1}{x_2 - x_1} = 2 \Rightarrow \frac{3-5}{x-2} = \frac{-2}{x-2}$$

$$\Rightarrow \frac{-2}{x-2} = 2 \Rightarrow -2 = 2x - 4 \Rightarrow 2x = 2 \Rightarrow x = 1$$

**17 ఒక వృత్తంలో వ్యాసం ఒక చివరి బిందువు (4, −1), వృత్తకేంద్రం (1, −3). అయితే ఆ వ్యాసం మరొక చివరి బిందువు నిరూపకాలను కనుక్కోండి?**

జ. AB వృత్త వ్యాసం అనుకోండి. వృత కేంద్రం O (1, –3), వ్యాసపు ఒక చివరి బిందువు A (4, –1), వ్యాసం మరొక చివరి బిందువు B (x, y) అనుకొండి. వ్యాసం మధ్య బిందువు 'O' వృత్త కేంద్రం అవుతుంది.




$\therefore$ 'O' నిరూపకాలు $= \left(\frac{x+4}{2}, \frac{y+(-1)}{2}\right)$

$$(1, -3) = \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$$

$$\Rightarrow \frac{x+4}{2} = 1 \quad ; \quad \frac{y-1}{2} = -3$$

$$\Rightarrow x + 4 = 2 \quad ; \quad y - 1 = -6$$

$$\Rightarrow x = -2 \quad ; \quad y = -6 + 1 = -5$$

$\therefore$ వ్యాసం మరొక బిందువు B(x, y) = (–2, –5).

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. బిందువు (x, y), (–2, 8), (–3, –5) లకు సమాన దూరంలో ఉంది. అయితే x, y ల మధ్య సంబంధాన్ని కనుక్కోండి.**

జ. P(x, y); A (–2, 8), B (–3, –5) లకు సమానదూరంలో ఉంది అనుకొండి.

అంటే $AP = PB \Rightarrow AP^2 = BP^2$

$\Rightarrow (x-(-2))^2 + (y-8)^2 = (x-(-3))^2 + (y-(-5))^2$

$\Rightarrow (x+2)^2 + (y-8)^2 = (x+3)^2 + (y+5)^2$

$\Rightarrow x^2 + 4x + 4 + y^2 + 16 - 16y = x^2 + 6x + 9 + y^2 + 10y + 25$

$\Rightarrow -2x - 26y + 68 - 34 = 0$

$\Rightarrow -2x - 26y = -34$

$x + 13y = 17$

మాదిరి సమస్య: (7, 1), (3, 5) బిందువులకు సమాన దూరంలో ఉండే బిందువు (x, y) అయితే x, y ల మధ్య సంబంధాన్ని కనుక్కోండి?

**2. X – అక్షం పై ఉంటూ బిందువులు (2, –5), (–2, 9) లకు సమాన దూరంలో ఉన్న బిందువును కనుక్కోండి?**

జ. X–అక్షం పై ఉండే బిందువు P(x, 0) అనుకొనండి. ఈ బిందువు A (2, –5), B (–2, 9)లకు సమాన దూరంలో ఉంటుంది. కాబట్టి PA = PB

$\Rightarrow PA^2 = PB^2$

$(x-2)^2 + (0-(-5))^2 = (x-(-2))^2 + (0-9)^2$

$x^2 - 4x + 4 + 25 = x^2 + 4x + 4 + 81$

$-4x - 4x + 29 - 85 = 0$

$-8x - 56 = 0$

$\therefore$కావలసిన బిందువు P(x, 0) = (-7, 0).

మాదిరి సమస్య: Y – అక్షం పై ఉంటూ బిందువులు A (6, 5), B (–4, 3) లకు సమాన దూరంలో ఉన్న బిందువును కనుక్కోండి?

**3. బిందువులు (1, 5), (2, 3), (–2, –1) లు సరేఖీయాలవుతాయో, కాదో సరిచూడండి?**

జ. దత్త బిందువులు A (1, 5), B (2, 3), C (–2, –1) అనుకొండి.

$$\overline{AB} = \sqrt{(2-1)^2 + (3-5)^2} = \sqrt{1+4} = \sqrt{5}$$
$$\overline{BC} = \sqrt{(-2-2)^2 + (-1-3)^2} = \sqrt{16+16} = \sqrt{32} = 4\sqrt{2}$$
$$\overline{CA} = \sqrt{(5-(-1))^2 + (1-(-2))^2} = \sqrt{36+9} = \sqrt{45} = 3\sqrt{5}$$

దీని నుంచి $AB + BC \neq CA$

∴ దత్త బిందువులు సరేఖీయాలు కావు.

**4. బిందువులు (5, –2), (6, 4), (7, –2) లు ఒక సమద్విబాహు త్రిభుజ శీర్షాలు అవుతాయో? కాదో? చూపండి.**

జ. దత్త బిందువులు A (5, –2), B (6, 4), C (7, –2) లు అనుకొండి.

∴ AB = BC, కాబట్టి దత్త బిందువులు ఒక సమద్విబాహు త్రిభుజ శీర్షాలు అవుతాయి.

**5. బిందువులు A(–6, 10), B (3, –8) లచే ఏర్పడు రేఖా ఖండమును బిందువు (–4, 6) ఏ నిష్పత్తిలో విభజిస్తుంది?**

జ. AB రేఖా ఖండమును బిందువు (–4, 6) అంతరంగా $m_1:m_2$ నిష్పత్తిలో విభజిస్తుందనుకుంటే

$$(-4, 6) = \left(\frac{3m_1 - 6m_2}{m_1 + m_2}, \frac{-8m_1 + 10m_2}{m_1 + m_2}\right) \text{ ------(1)}$$

అనురూప మూలకాలు పోల్చగా

$$\Rightarrow \frac{3m_1 - 6m_2}{m_1 + m_2} = -4 \; ; \; \frac{-8m_1 + 10m_2}{m_1 + m_2} = 6$$
$$\Rightarrow 3m_1 + 6m_2 = -4m_1 - 4m_2$$
$$\Rightarrow 7m_1 - 2m_2 = 0 \Rightarrow 7m_1 = 2m_2$$
$$\therefore \frac{m_1}{m_2} = \frac{2}{7}$$

$\therefore m_1 : m_2 = 2 : 7$

కాబట్టి దత్త బిందువులు A(-6, 10), B(3, -8) లచే ఏర్పడే రేఖాఖండాన్ని (–4, 6) అనే బిందువు 2 : 7 నిష్పత్తిలో విభజించును.

మాదిరి సమస్య: బిందువులు (–3, 10), (6, –8) లచే రేఖాఖండాన్ని బిందువు (–1, 6) ఏ నిష్పత్తిలో విభజిస్తుందో కనుక్కోండి.

**6. బిందువులు (5, –6), (1, –4) లచే ఏర్పడు రేఖాఖండాన్ని Y – అక్షం ఏ నిష్పత్తిలో విభజిస్తుంది? ఆ ఖండన బిందువును కనుక్కోండి.**

జ. బిందువులు A(5, -6), B(1, -4) లచే ఏర్పడు రేఖాఖండం AB ని Y - అక్షం పై ఉన్న బిందువు K : 1 నిష్పత్తిలో విభజిస్తుంది అనుకుంటే ఆ బిందువు నిరూపకాలు

$$\left(\frac{K(-1)+5}{K+1}, \frac{K(-4)+(-6)}{K+1}\right) = \left(\frac{-K+5}{K+1}, \frac{-4K-6}{K+1}\right)$$

కానీ Y - అక్షం పై ఉన్న బిందువు నిరూపకాలలో X - నిరూపకం సున్నా కాబట్టి

$$\frac{-K+5}{K+1} = 0 \Rightarrow -K+5=0 \Rightarrow K=5$$

అందు వల్ల K : 1 = 5 :1

K = 5 విలువను పై బిందు నిరూపకాలలో ప్రతిక్షేపించగా ఖండన బిందువు

$$= \left(\frac{-5+5}{5+1}, \frac{-4(5)-6}{5+1}\right) = \left(0, \frac{-20-6}{6}\right) = \left(0, \frac{-26}{6}\right) = \left(0, \frac{-13}{3}\right)$$

**7. బిందువులు (1, 2), (4, y), (x, 6), (3, 5) లు వరుసగా ఒక సమాంతర చతుర్భుజ శీర్షాలు అయితే x, y ల విలువలు కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A (1, 2), B (4, y), C (x, 6), D (3, 5) లు సమాంతర చతుర్భుజంలో శీర్షాలు అనుకుంటే సమాంతర చతుర్భుజంలో కర్ణాలు పరస్పరం సమద్విఖండన చేసుకుంటాయని తెలుసు.

∴ అందువల్ల కర్ణాలు AC, BD ల మధ్య బిందువులు సమానం కావాలి.






sakshieducation.com

AC మధ్య బిందువు = BD ల మధ్య బిందువు.

$$\left(\frac{1+x}{2}, \frac{2+6}{2}\right) = \left(\frac{4+3}{2}, \frac{y+5}{2}\right)$$

$$\frac{1+x}{2} = \frac{4+3}{2} \Rightarrow 1+x=7 \Rightarrow x=7-1 \Rightarrow x=6$$

$$\frac{y+5}{2} = \frac{2+6}{2} \Rightarrow y+5=8 \Rightarrow y=8-5 \Rightarrow y=3$$

$$\therefore\ x=6,\ y=3$$

**8. బిందువులు (1, 1), (−4, 6), (−3, −5) శీర్షాలుగా ఉన్న త్రిభుజం వైశాల్యం కనుక్కోండి.**

జ. ΔABC శీర్షాలు A (-1, 1), B (–4, 6), C (–3, –5) అనుకొండి.

త్రిభుజ వైశాల్యం $\Delta = \frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$

$$= \frac{1}{2}\left|1(6+5)+(-4)(-5+1)+(-3)(-1-6)\right|$$

$$= \frac{1}{2}\left|11+16+21\right| = \frac{1}{2}\times 48 = 24$$

**మాదిరి సమస్య:** బిందువులు (3, -1), (5, 0), (1, -2) శీర్షాలు ఉన్న త్రిభుజ వైశాల్యాన్ని కనుక్కోండి.

**9. బిందువులు (0, −1), (2, 1), (0, 3), (−2, 1) లు శీర్షాలుగా ఉన్న చతురస్రం వైశాల్యం కనుక్కోండి.**

జ. చతురస్ర వైశాల్యం = 2 × ΔABC వైశాల్యం → (1)




ΔABC వైశాల్యం = $= \frac{1}{2}\left|0(1-3)+2(3+1)+0(-1-1)\right| = \frac{1}{2}|8| = 4$ చ.యూ.

సమీ।। (1) నుంచి

చతురస్ర వైశాల్యం = 2 × 4 = 8 చ.యూనిట్లు.

గమనిక: చతురస్ర భుజం పొడవు కనుగొని చతురస్ర వైశాల్యం = $a^2$ నుంచి కనుక్కోవచ్చు.

**10. ఒక తలంలో ఉన్న బిందువులు (3, −2), (−2, 8), (0, 4) లు. ఇవి సరేఖీయ బిందువులు అని చూపండి.**

జ. త్రిభుజ వైశాల్యం కనుగొను సూత్రం ఉపయోగించి

$$\Delta = \frac{1}{2}\left|3(8-4)+(-2)(4-(-2))+0(-2-8)\right|$$

$$= \frac{1}{2}\left|12-12+0\right| = 0$$

∴ త్రిభుజ వైశాల్యం సున్నా. కాబట్టి ఇచ్చిన బిందువులు సరేఖీయ బిందువులు.

## 4 మార్కులు ప్రశ్నలు

**1. బిందువులు A (a, 0), B(–a, 0), C (0, a√3) అనేవి ఒక సమబాహు త్రిభుజాన్ని ఏర్పరచగలవని చూపండి.**

జ. దత్త బిందువులు A (a, 0), B (–a, 0), C (0, a√3)

రెండు బిందువుల మధ్య దూరం $= \sqrt{(x_2 - x_1)^2 + (y_2 - y_1)^2}$

$$AB = \sqrt{(-a-a)^2 + (0-0)^2} = \sqrt{(2a)^2} = 2a$$

$$BC = \sqrt{(0-(-a))^2 + (a\sqrt{3}-0)^2} = \sqrt{a^2+3a^2} = \sqrt{4a^2} = 2a$$

$$CA = \sqrt{(0-a)^2 + (a\sqrt{3}-0)^2} = \sqrt{a^2+3a^2} = \sqrt{4a^2} = 2a$$

∴ AB = BC = CA, కాబట్టి దత్త బిందువులు సమబాహు త్రిభుజాన్ని ఏర్పరుచును.

**2. బిందువులు (−3, 5), (3, 1), (0, 3),(−1, −4) లచే ఏర్పడు చతుర్భుజం ఏ రకమైనదో దాని పేరు తెల్పండి. మీ సమాధానానికి సరైన కారణం తెల్పండి?**

జ. దత్త బిందువులు A (–3, 5), B(3, 1), C (0, 3), D (–1, –4) అనుకోండి.

$$AB = \sqrt{(3-(-3))^2 + (1-5)^2} = \sqrt{(6)^2+(-4)^2} = \sqrt{36+16} = \sqrt{52}$$

$$BC = \sqrt{(0-3)^2+(3-1)^2} = \sqrt{9+4} = \sqrt{13}$$

$$CA = \sqrt{(-1-0)^2+(-4-3)^2} = \sqrt{1+49} = \sqrt{50}$$

$$DA = \sqrt{(-3-(-1))^2+(5-(-4))^2} = \sqrt{4+81} = \sqrt{85}$$

$AB \neq BC \neq CD \neq DA$

$\therefore$ దత్త బిందువులు చతుర్భుజాన్ని ఏర్పరుచును.

గమనిక: i) AB = BC = CD = DA, AC = BD, అయితే ABCD ఒక చతురస్రం.

ii) AB = BC = CD = DA, AC ≠ BD, అయితే ABCD రాంబస్.

iii) AB = CD, BC = DA, AC = BD అయితే ABCD దీర్ఘ చతురస్రం.

iv) AB = CD, BC = DA, AC ≠ BD అయితే ABCD సమాంతర చతుర్భుజం.

**3. బిందువులు (–7, –3), (5, 10), (15, 8), (3, –5) లు వరుసగా ఒక సమాంతర చతుర్భుజం శీర్షాలు అవుతాయని చూపండి.**

జ. దత్త బిందువులు A(–7, –3), B (5, 10), C(15, 8) D (3, –5)

$$AB = \sqrt{(5 - (-7))^2 + (10 - (-3))^2} = \sqrt{(5+7)^2 + (10+3)^2} = \sqrt{144+169} = \sqrt{313}$$

$$BC = \sqrt{(15-5)^2 + (8-10)^2} = \sqrt{100+4} = \sqrt{104}$$

$$CD = \sqrt{(3-15)^2 + (-5-8)^2} = \sqrt{144+169} = \sqrt{313}$$

$$DA = \sqrt{(3+7)^2 + (-5+3)^2} = \sqrt{100+4} = \sqrt{104}$$

$$AC = \sqrt{(15+7)^2 + (8+3)^2} = \sqrt{484+121} = \sqrt{605}$$

$$BD = \sqrt{(3-5)^2 + (-5-10)^2} = \sqrt{4+225} = \sqrt{229}$$

దీని నుంచి AB = CD, BC = DA, AC ≠ BD

$\therefore$కాబట్టి ABCD ఒక సమాంతర చతుర్భుజం అవుతుంది.

**4. బిందువులు (–4, –7), (–1, 2), (8, 5), (5, –4) లు వరుసగా ఒక సమచతుర్భుజ శీర్షాలు అవుతాయని చూపండి. (సూచన: రాంబస్ వైశాల్యం $= \frac{1}{2} \times$ కర్ణాల లబ్ధం)**

జ. దత్త శీర్షాలు A(–4, –7), B(–1, 2), C(8, 5), D(5, –4)

$$AB = \sqrt{(-1 - (-4))^2 + (2 - (-7))^2} = \sqrt{(3)^2 + (9)^2} = \sqrt{9+81} = \sqrt{90}$$

$$BC = \sqrt{(8-(-1))^2 + (5-2)^2} = \sqrt{9^2 + 3^2} = \sqrt{90}$$

$$CD = \sqrt{(5-8)^2 + (-4-5)^2} = \sqrt{9+81} = \sqrt{90}$$

$$DA = \sqrt{(-4-5)^2 + (-7+4)^2} = \sqrt{81+9} = \sqrt{90}$$

$$AC = \sqrt{(8-(-4))^2 + (5-(-7))^2} = \sqrt{144+144} = \sqrt{288}$$

$$BD = \sqrt{(5-(-1))^2 + (-4-2)^2} = \sqrt{36+36} = \sqrt{72}$$

$\therefore$ AB = BC = CD = DA, AC $\neq$ BD

$\therefore$ ABCD ఒక సమచతుర్భుజాన్ని ఏర్పర్చును. (రాంబస్)

$\therefore$ రాంబస్ వైశాల్యం $= \frac{1}{2} \times$ కర్ణాల లబ్ధం

$$= \frac{1}{2} \times \sqrt{288} \times \sqrt{72}$$

$$= \frac{1}{2} \times \sqrt{288 \times 72}$$

$$= \frac{1}{2} \times \sqrt{72 \times 4 \times 72} = \frac{1}{2} \times 72 \times 2 = 72$$

**మాదిరి సమస్య:**

1) బిందువులు A (2, –2), B (14, 10), C (11, 13), D (–1, 1) లు దీర్ఘ చతురస్ర శీర్షాలని చూపండి.

2) బిందువులు A (3, 9), B (6, 4), C (1, 1), D (–2, 6) లు చతురస్రం ABCD శీర్షాలు అవుతాయని చూపండి.

**5. బిందువులు A (2, –2), B(–7, 4) లచే ఏర్పడు రేఖాఖండానికి త్రిథాకరణ బిందువులు కనుక్కోండి.**

జ. ఒక రేఖాఖండాన్ని మూడు సమాన భాగాలుగా విభజించు బిందువులను “త్రిథాకరణ బిందువులు” అంటారు. (లేదా)

ఒక రేఖా ఖండాన్ని 1:2, 2:1 నిష్పత్తులలో విభజించు బిందువులను “త్రిథాకరణ బిందువులు” అంటారు.




AB రేఖా ఖండం త్రిథాకరణ బిందువులు P, Q అనుకుంటే AP = PQ= QB.

sakshieducation.com

AB రేఖా ఖండాన్ని బిందువు P అంతరంగా 1:2 నిష్పత్తిలో విభజిస్తుంది. కాబట్టి విభజన సూత్రం నుంచి

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$= \left(\frac{1(-7)+2(2)}{1+2}, \frac{1(4)+2(-2)}{1+2}\right)$$

$$= \left(\frac{-7+4}{3}, \frac{4-4}{3}\right) = \left(\frac{-3}{3}, \frac{0}{3}\right) = (-1, 0)$$

బిందువు Q కూడా AB రేఖాఖండాన్ని అంతరంగా 2:1 నిష్పత్తిలో విభజిస్తుంది. కాబట్టి బిందువు Q నిరూపకాలు

$$= \left(\frac{2(-7)+1(2)}{2+1}, \frac{2(4)+1(-2)}{2+1}\right)$$

$$= \left(\frac{-14+2}{3}, \frac{8-2}{3}\right) = \left(\frac{-12}{3}, \frac{6}{3}\right) = (-4, 2)$$

$\therefore$ AB రేఖా ఖండం త్రిథాకరణ బిందువులు P (–1, 0), Q (–4, 2).

**మాదిరి సమస్య:** బిందువులు (2, -6), (–4, 8) లను కలుపు రేఖాఖండం త్రిథాకరణ బిందువులను కనుక్కోండి.

**6. బిందువులు A (–2, 2), B (2, 8) లచే ఏర్పడు రేఖాఖండాన్ని నాలుగు భాగాలుగా విభజించి బిందువుల నిరూపకాలు కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A (–2, 2), B (2, 8) లచే ఏర్పడు రేఖాఖండాన్ని P, Q, R అను బిందువులు నాలుగు సమాన భాగాలుగా విభజిస్తాయి అనుకుంటే.

P బిందువు $\overline{AB}$ ని 1:3 నిష్పత్తిలో విభజిస్తుంది. కాబట్టి




$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$= \left(\frac{1(2)+3(-2)}{1+3}, \frac{1(8)+3(2)}{1+3}\right)$$

$$= \left(-1, \frac{7}{2}\right)$$

Q బిందువు $\overline{AB}$ ని 2:2= 1:1 నిష్పత్తిలో విభజిస్తుంది. అంటే $\overline{AB}$ మధ్య బిందువు అవుతుంది.



sakshieducation.com

$$Q(x, y) = \left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$$

$$= \left(\frac{-2+2}{2}, \frac{2+8}{2}\right) = (0, 5)$$

R బిందువు $\overline{AB}$ ని 3:1 నిష్పత్తిలో విభజించును.

$$R(x, y) = \left(\frac{3(2)+1(-2)}{3+1}, \frac{3(8)+1(2)}{3+1}\right) = \left(\frac{4}{4}, \frac{26}{4}\right) = \left(1, \frac{13}{2}\right)$$

$\therefore$ $\overline{AB}$ ని నాలుగు సమాన భాగాలుగా విభజించు బిందువులు $P\left(-1, \frac{7}{2}\right)$, $Q(0, 5)$, $R\left(1, \frac{13}{2}\right)$.

మాదిరి సమస్య: A (–4, 0), B (0, 6) బిందువులను కలుపు రేఖా ఖండాన్ని నాలుగు సమాన భాగాలు చేసే బిందువులను కనుక్కోండి.

7. బిందువులు (–4, –2), (–3, –5), (3, –2), (2, 3) శీర్షాలుగా ఉన్న చతుర్భుజం వైశాల్యం కనుక్కోండి.

జ. దత్త శీర్షాలు A(–4, –2), B (–3, –5), C (3, –2) D(2, 3) అనుకోండి.




చతుర్భుజం ABCD వైశాల్యం = ΔABC వైశాల్యం + ΔACD వైశాల్యం

ΔABC వైశాల్యం $= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$

$$= \frac{1}{2}\left|-4(-5-(-2)) + (-3)(-2-(-2)) + 3(-2-(-5))\right|$$

$$= \frac{1}{2}\left|-4(-3) + (-3)(0) + 3(3)\right| = \frac{1}{2}|12+9| = \frac{21}{2} = 10.5$$

ΔACD వైశాల్యం

$$= \frac{1}{2}\left|-4(-2-3) + 3(3-(-2)) + 2(-2-(-2))\right|$$

$$= \frac{1}{2}\left|-4(-5) + 3(5) + 2(0)\right| = \frac{1}{2}|20+15| = \frac{35}{2} = 17.5$$

∴ చతుర్భుజం ABCDవైశాల్యం = $\Delta ABC$ వై + $\Delta ACD$ వై

= 10.5 + 17.5 = 28 చ.యూ.

మాదిరి సమస్య: బిందువులు A (–5, 7), B (–4, –5), C(–1, –6), D (4, 5) లు ఒక చతుర్భుజ శీర్షాలు అయితే ABCD చతుర్భుజ వైశాల్యం కనుక్కోండి.

**8. (k, k) (2, 3), (4, –1) లు సరేఖీయాలు అయితే 'k' విలువ కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A (k, k), B (2, 3), C (4, –1) లు సరేఖీయాలు, కాబట్టి $\Delta ABC$ వైశాల్యం = 0 అవుతుంది.

$$\therefore \Delta = \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right| = 0$$

$$= \frac{1}{2}\left|k(3-(-1)) + 2(-1-k) + 4(k-3)\right| = 0$$

$$\Rightarrow \frac{1}{2}\left|k(4) - 2 - 2k + 4k - 12\right| = 0$$

$$\Rightarrow |6k - 14| = 0 \Rightarrow 6k - 14 = 0 \Rightarrow 6k = 14 \Rightarrow k = \frac{14}{6} = \frac{7}{3}$$

మాదిరి సమస్య:

1) బిందువులు (7, –2), (5, 1), (3, k) లు సరేఖీయాలైతే 'k' విలువ కనుక్కోండి.

2) బిందువుల A (1, 2), B (–1, b), C (–3, –4) లు సరేఖీయాలైతే 'b' విలువ కనుక్కోండి

**9. బిందువులు (0,0), (4, 0), (4, 3) లతో ఏర్పడు త్రిభుజ వైశాల్యాన్ని హెరాన్ సూత్రం ద్వారా కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A(0, 0), B(4, 0), C(4, -3) అనుకోండి, a, b, c లు వరుసగా BC, CA, AB త్రిభుజ భుజాలు అవుతాయి.



$$a = \overline{BC} = \sqrt{(4-4)^2 + (-3-0)^2} = \sqrt{0+9} = \sqrt{9} = 3$$

$$b = \overline{AC} = \sqrt{(4-0)^2 + (-3-0)^2} = \sqrt{16+9} = \sqrt{25} = 5$$

$$c = \overline{AB} = \sqrt{(4-0)^2 + (0-0)^2} = \sqrt{16+0} = 4$$

$$\therefore\ S = \frac{a+b+c}{2} = \frac{3+5+4}{2} = \frac{12}{2} = 6$$

హెరాన్ సూత్రం

$$A = \sqrt{s(s-a)(s-b)(s-c)}$$

$$= \sqrt{6(6-3)(6-5)(6-4)}$$

$$= \sqrt{6(3)(1)(2)} = 6$$

**10. బిందువులు (0, –1), (2, 1), (0, 3) శీర్షాలు కలిగిన త్రిభుజ వైశాల్యం, దాని భుజాల మధ్య బిందువులని కలిపితే ఏర్పడిన త్రిభుజ వైశాల్యాల నిష్పత్తిని కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A(0, –1), B(2, 1), C(0, 3) త్రిభుజం ABC శీర్షాలు అనుకుంటే

AB మధ్య బిందువు D, BC మధ్య బిందువు E

CA మధ్య బిందువు F అనుకోండి.




$$D = \left(\frac{0+2}{2}, \frac{-1+1}{2}\right) = (1, 0)$$

$$E = \left(\frac{2+0}{2}, \frac{1+3}{2}\right) = (1, 2)$$

$$F = \left(\frac{0+0}{2}, \frac{3-1}{2}\right) = (0, 1)$$

$\Delta ABC$ వైశాల్యం $= \frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$



sakshieducation.com

$$= \frac{1}{2}\left|0(1-3)+2(3-(-1))+0(-1-1)\right|$$

$$= \frac{1}{2}\left|0+8+0\right| = 4$$

$\Delta DEF$ వైశాల్యం $= \frac{1}{2}\left|1(2-1)+1(1-0)+0(0-2)\right| = \frac{1}{2}\left|1+1+0\right| = 1$

$\therefore \Delta ABC, \Delta DEF$ ల వైశాల్యాల నిష్పత్తి = 4 : 1.

**11. బిందువులు (0, −1), (2, 1), (0, 3), (−2, 1) లచే ఏర్పడు చతురస్ర వైశాల్యం కనుక్కోండి.**

జ. చతురస్రంలో నాలుగు భుజాలు సమానం. కాబట్టి

చతురస్రం భుజం $a = \sqrt{(2-0)^2+(1-(-1))^2} = \sqrt{4+4} = \sqrt{8}$

చతురస్ర వైశాల్యం = భుజం × భుజం = $\sqrt{8} \times \sqrt{8}$ = 8 చ.యూనిట్లు.

**12. A (5, 1), B (–3, –7), C (7, –1) ల నుంచి సమాన దూరంలో ఉండే బిందు నిరూపకాలు కనుక్కోండి.**

జ. p(x, y) అనే బిందువు దత్త బిందువులకు సమాన దూరంలో ఉంటుంది అనుకోండి.

అప్పుడు $PA = PB = PC \Rightarrow PA^2 = PB^2 = PC^2$

p(x, y), A (5, 1), B (–3, –7), C (7, –1)

$PA^2 = PB^2 \Rightarrow (x-5)^2 + (y-1)^2 = (x+3)^2 + (y+7)^2$

$\Rightarrow x^2 - 10x + 25 + y^2 - 2y + 1 = x^2 + 6x + 9 + y^2 + 14y + 49$

$\Rightarrow -16x - 16y + 26 - 58 = 0$

$\Rightarrow -16x - 16y - 32 = 0$

$\Rightarrow x + y + 2 = 0 \rightarrow (1)$

$PB^2 = PC^2 \Rightarrow (x+3)^2 + (y+7)^2 = (x-7)^2 + (y+1)^2$

$\Rightarrow x^2 + 6x + 9 + y^2 + 14y + 49 = x^2 - 14x + 49 + y^2 + 2y + 1$

$\Rightarrow 6x + 14x + 14y - 2y + 58 - 50 = 0$

$\Rightarrow 20x + 12y + 8 = 0$

$\Rightarrow 5x + 3y + 2 = 0 \rightarrow (2)$

సమీ॥ (1) & (2) ల నుంచి

$(1) \times 3 \Rightarrow 3x + 3y + 6 = 0$

$(2) \times 1 \Rightarrow 5x + 3y + 2 = 0$

$(-) \; (-) \quad (-)$

---

$-2x + 4 = 0$

$x = \frac{-4}{-2} = 2$

సమీ॥ (1) లో x = 2 ను ప్రతిక్షేపించగా

$x + y + 2 = 0$

$\Rightarrow 2 + y + 2 = 0 \Rightarrow y = -4$

∴కావలసిన బిందువు (2, –4) అవుతుంది.

**13. బిందువులు (a, b + c), (b, c + a), (c, a + b) లు సరేఖీయాలు అని చూపండి.**

జ. దత్త బిందువులు A (a, b + c), B (b, c + a), C (c, a + b) లు అనుకోండి.

$\Delta ABC$ వైశాల్యం $= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$

$= \frac{1}{2}\left|a\left(c + a - (a + b)\right) + b\left(a + b - (b + c)\right) + c\left(b + c - (c + a)\right)\right|$

$= \frac{1}{2}\left|a(c - b) + b(a - c) + c(b - a)\right|$

$= \frac{1}{2}\left|ac - ab + ba - bc + bc - ac\right|$

$= \frac{1}{2}|0| = 0$

∴$\Delta ABC$ వైశాల్యం '0' కాబట్టి దత్త బిందువులు సరేఖీయాలు.

**14. A (3, 2), B (–2, 1) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజం ABC గురుత్వ కేంద్రం G నిరూపకాలు $\left(\frac{5}{3}, \frac{-1}{3}\right)$ అయితే త్రిభుజం మూడో శీర్షం C నిరూపకాలు కనుక్కోండి.**

జ. దత్త బిందువులు A (3, 2), B (–2, 1) లు $\Delta ABC$ కి రెండు శీర్షాలు. మూడో శీర్షం C( x, y)అనుకోండి.

$\Delta ABC$ గురుత్వ కేంద్రం G = $\left(\frac{5}{3}, \frac{-1}{3}\right)$ అని ఇచ్చారు.

G నిరూపకాలు = $= \left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$

$$\left(\frac{5}{3}, \frac{-1}{3}\right) = \left(\frac{3+(-2)+x}{3}, \frac{2+1+4}{3}\right)$$

$$\left(\frac{5}{3}, \frac{-1}{3}\right) = \left(\frac{x+1}{3}, \frac{y+3}{3}\right)$$

$$\frac{x+1}{3} = \frac{5}{3} \Rightarrow x+1=5 \Rightarrow x = 5 - 1 = 4$$

$$\frac{y+3}{3} = \frac{-1}{3} \Rightarrow y+3 = -1 \Rightarrow y = -1 - 3 = -4$$

$\therefore$ త్రిభుజ మూడో శీర్షం C నిరూపకాలు (4, –4).

**15. (–1, 2), (3, 2)లు ఒక చతురస్రం ఎదుటెదుటి శీర్షాలు అయితే, దాని మిగిలిన రెండు శీర్షాలు కనుక్కోండి.**

జ. చతురస్రం ఎదుటెదుటి శీర్షాలు A (–1, 2), C (3, 2)

ఒక శీర్షం B (x, y) అనుకోండి.




AB = BC ($\because$ చతురస్రంలో అన్ని భుజాలు సమానం)

$\Rightarrow$ AB = BC

$\Rightarrow AB^2 = BC^2$

$(x-(-1))^2 + (y-2)^2 = (3-x)^2 + (2-y)^2$

$\Rightarrow x^2 + 2x + 1 + y^2 - 4y + 4 = 9 + x^2 - 6x + 4 + y^2 - 4y$

$2x + 6x - 4y + 4y + 5 - 13 = 0$

$\Rightarrow 8x = 13 - 5 \Rightarrow x = 1 \rightarrow (1)$

పైథాగరస్ సిద్ధాంతం నుంచి ABC లంబకోణ త్రిభుజం కాబట్టి

$AC^2 = AB^2 + BC^2$

$(3+1)^2 + (2-2)^2 = (x+1)^2 + (y-2)^2 + (x-3)^2 + (y-2)^2$

$16 = x^2 + 2x + 1 + y^2 - 4y + 4 + x^2 - 6x + 9 + y^2 - 4y + 4$

$\Rightarrow 2x^2 + 2y^2 - 4x - 8y + 18 = 16$

$x^2 + y^2 - 2x - 4y + 1 = 0$

సమీ।। (1)నుంచి x = 1ను ప్రతిక్షేపించగా

$(1)^2 + y^2 - 2(1) - 4y + 1 = 0$

$1 + y^2 - 2 - 4y + 1 = 0$

$y^2 - 4y = 0$

$y(y - 4) = 0 \Rightarrow y = 0$ or $y - 4 = 0$

$\Rightarrow y = 0$ or $y = 4$

$\therefore$ మిగిలిన రెండు శీర్షాలు (1, 0), (1, 4)లు.

sakshieducation.com

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. X - అక్షం పై ఉండే ప్రతి బిందువులో Y - నిరూపకం _______ [ ]

a) 1 b) 2 c) 3 4) 0

2. X - అక్షం నుంచి (3, 4) బిందువుకు ఉన్న దూరం = _______ [ ]

a) 3 b) 4 c) 1 d) 7

3. మూలబిందువు నుంచి (5, –2) కు ఉన్న దూరం _______ [ ]

a) $\sqrt{29}$ b) $\sqrt{21}$ c) $\sqrt{30}$ d) $\sqrt{28}$

4. (0, 0), (2, 0), (0, 2) బిందువులకు సమాన దూరంలో ఉండే బిందువు [ ]

a) (1, 2) b) (2, 1) c) (2, 2) d) (1, 1)

5. బిందువులు (3, a), (4, 1) ల మధ్య దూరం $\sqrt{10}$, అయితే a విలువ [ ]

a) 3, –1 b) 2, –2 c) 4, –2 d) 5, –3

6. (x, y) బిందువు (2, 1), (1, –2)లకు సమాన దూరంలో ఉంటుంది. అయితే [ ]

a) $x + 3y = 0$ b) $3x + y = 0$ c) $x + 2y = 0$ d) $2y + 3x = 0$

7. (–2, 0), (2, 0), (2, 2) (0, 4), (-2, 2) లచే ఏర్పడు సంవృత పటం [ ]

a) త్రిభుజం b) చతుర్భుజం c) పంచభుజి d) షడ్భుజి

8. P, Q బిందు నిరూపకాలు వరుసగా (a cosθ, b sinθ ), (–a sinθ, b cosθ) అయితే

$OP^2 + OQ^2$ =___________ [ ]

a) $a^2 + b^2$ b) a + b c) ab d) 2ab

9. (–3, –3) బిందువు ఉండు పాదం [ ]

a) I b) II c) III d) IV

10. బిందువులు (k, 3), (2, 3) బిందువుల మధ్య దూరం 5 అయితే K విలువ [ ]

a) 5 b) 6 c) 7 d) 8

11. A, B, C బిందువులు ఒకే సరళరేఖ పై ఉన్న మూడు వరుస బిందువులు అయినా నియమం [ ]

a) AB + BC = AC b) BC + CA = AB

c) CA + AB = BC d) AB + BC = 2AC

sakshieducation.com

12. (5, 0), (0, 4) లచే ఏర్పడు రేఖాఖండాన్ని 2 : 3 నిష్పత్తిలో అంతరంగా విభజించే బిందువు [ ]

a) $\left(3, \frac{8}{5}\right)$ b) $\left(1, \frac{4}{5}\right)$ c) $\left(\frac{5}{2}, \frac{3}{4}\right)$ d) $\left(2, \frac{12}{5}\right)$

13. బిందువులు (0. 0), (a, 0), (0, b) లు సరేఖీయాలు అయితే [ ]

a) $a = b$ b) $a + b \neq 0$ c) $ab = 0$ d) $a \neq b$

14. బిందువులు (8, –5), (–4, 7), (11, 13) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్ర నిరూపకాలు [ ]

a) (2, 2) b) (3, 3) c) (4, 4) d) (5, 5)

15. ΔABC శీర్షాలు A, B, C లు వరుసగా (0, –1), (2, 1), (0, 3) అయితే, B గుండా పోయే మధ్యగతరేఖ పొడవు ______. [ ]

a) 1 b) 2 c) 3 d) 4

16. బిందువులు (4, y), (6, 9), (x, y)లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్రం (3, 6) అయితే, x,y విలువలు ______ [ ]

a) –1, –5 b) 1, –5 c) 1, 5 d) –1, 5

17. సమాంతర చతుర్భుజం ఒక శీర్షం (2, 3), దాని కర్ణాల ఖండన బిందువు (3, –2). అయితే ఎదుటి శీర్షం ______ [ ]

a) (4, –7) b) (4, 7) c) (–4, 7) d) (–4, –7)

18. బిందువులు (–2, 1), (1, 0), (4, 3) లు వరుసగా ఒక సమాంతర చతుర్భుజ శీర్షాలు అయితే నాలుగో శీర్షం__________ [ ]

a) (1, 4) b) (1, –2) c) (–1, 2) d) (–1, –2)

19. బిందువులు (1, 2), (–1, x), (2, 3) లు సరేఖీయాలు అయితే x విలువ ______ [ ]

a) 2 b) 0 c) –1 d) 1

20. (a, 0), (0, b), (1, 1)లు సరేఖీయాలు అయితే ______ [ ]

a) 0 b) 1 c) 2 d) –1

## సమాధానాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) d | 2) b | 3) a | 4) d | 5) c | 6) a | 7) c |
| 8) a | 9) c | 10) c | 11) a | 12) a | 13) c | 14) d |
| 15) b | 16) a | 17) a | 18) a | 19) b | 20) b | |

## ఖాళీలు పూరించండి:

1. X – అక్షం, Y – అక్షంల ఖండన బిందువు నిరూపకాలు __________.

2. Y–అక్షం పై ఉన్న ప్రతి బిందువుకి X– నిరూపకం _________.

3. Y –అక్షం నుంచి బిందువు (3, 4) కు ఉన్న దూరం ________.

4. (0, 3), (–2, 0) ల మధ్య దూరం ______.

5. (5, 4), (–3, 2)లు ఒక చతురస్రం ఎదుటెదుటి శీర్షాలు అయితే, కర్ణం పొడవు____________.

6. బిందువులు (a cosθ + b sinθ, 0), (0, a sinθ – b cosθ) ల మధ్య దూరం ___________.

7. (0, 0) (3a, 0), (0, 3b) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్రం ______.

8. మూలబిందువు 'O', P (3, 0), R (0, 4) లతో ఏర్పడిన దీర్ఘ చతురస్రం OPQR అయితే నాలుగో శీర్షం Q నిరూపకాలు _________.

9. (a, b), (b, c), (c, a) లు శీర్షాలుగా ఉన్న త్రిభుజ గురుత్వ కేంద్రం (0, 0) అయితే $a^3 + b^3 + c^3$ విలువ __________.

10. బిందువులు (–2, –1), (a, 0), (4, b), (1, 2) లు సమాంతర చతుర్భుజ శీర్షాలు అయితే a, b విలువలు _______.

11. (0, 0), (a, 0), (0, b) లు త్రిభుజంలోని మూడు శీర్షాలు అయితే, త్రిభుజ వైశాల్యం _________.

12. రేఖాఖండం ఒక చివర బిందువు (4, 0), దాని మధ్య బిందువు (4, 1) అయితే ఆ రేఖ మరొక చివర బిందువు ______.

13. (6, 8), (2, 4) లచే ఏర్పడు రేఖాఖండం మధ్య బిందువు నుంచి, (1, 2) కు ఉన్న మధ్య దూరం _______.

14. (0, 0), (3, 0), (0, 4) లచే ఏర్పడు త్రిభుజ వైశాల్యం ________.

15. $(x_1, y_1)$, $(x_2, y_2)$ బిందువులను కలుపు రేఖాఖండం మధ్య బిందు నిరూపకాలు ___________.

16. బిందువులు $(a \cos 25^0, 0)$, $(0, a \cos 65^0)$ ల మధ్య దూరం _______.

17. (–3, –4), (1, –2) లచే ఏర్పడు రేఖాఖండాన్ని Y – అక్షం విభజించే నిష్పత్తి _________.

18. A (5, 3), B (11, –5), P(12, y) లు ఒక లంబ కోణ త్రిభుజ శీర్షాలు, P వద్ద లంబ కోణం ఉంటే y = _________.

19. (0, 0), (1, 0), (0, 1) లచే ఏర్పడు త్రిభుజం చుట్టుకొలత _______.

20. O (0, 0), A (a, 0), B (0, b) లచే ఏర్పడు త్రిభుజం పరివృత్త కేంద్రం నిరూపకాలు __________.

**సమాధానాలు:**

| | | | |
|---|---|---|---|
| 1) (0, 0) | 2) 0 | 3) 3యూనిట్లు | 4) √13 యూనిట్లు |
| 5) 10 యూనిట్లు | 6) $\sqrt{a^2 + b^2}$ | 7) (a, b) | 8) (3, 4) |
| 9) 3abc | 10) a = 1, b = 3 | 11) $\frac{1}{2}ab$ | 12) (4, 2) |
| 13) 5 యూనిట్లు | 14) 6చ.యూనిట్లు | 15) $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$ | |
| 16) a యూనిట్లు | 17) 3 : 1 | 18) 2 or -4 | |
| 19) 2 + √2 | 20) $\left(\frac{a}{2}, \frac{b}{2}\right)$ | | |

sakshieducation.com